# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 268 పేజీలు - 6 సోమవారం 19 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.





## 2026లోనే శాసనసభ స్థానాల పెంపు: స్పష్టం చేసిన కేంద్రం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 18:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలలో శాసనసభ స్థానాల పెంపు 2026లోనే నని కేంద్రం స్పష్టం చేసింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 (3) ప్రకారం 2026లో జనాభా లెక్కల అనంతరమే ఏపీలో 175 నుంచి 225 శాసనసభ స్థానాలుతెలంగాణలో 119 నుంచి 153 శాసనసభ స్థానాల పెంపునియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడే ఎస్సీ ఎస్టీ స్థానాల పునఃసర్దుబాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభ జన చట్టం -2014ను న్యాయ మంత్రిత్వ శాఖ ద్వారా మార్చి1, 2014న గెజిట్ లో ప్రచురించినట్లు వివరించింది.లోక్ సభలో తెరాస ఎంపీ బాల్కసుమన్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి హరిభాయ్ చౌదరి ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు.

## పేద 'రాజు'లకు సీఎం రేవంత్ రెడ్డి

# గుడ్ న్యూస్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు18:** రాష్ట్రంలో క్షత్రియ భవన్‌కు అవసరమైన స్థలాన్ని ఇస్తామని, నిర్మాణానికి అవసరమైన అనుమతులు కూడా ఇస్తామని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదే తీరుల ప్రభుత్వానికీ తగిన సహకారం అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీగా ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నదని, అందులో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. క్షత్రియ సేవా సమితి నిర్వహించిన సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ ప్రసంగిస్తూ... హైదరాబాద్ సిటీ అభివృద్ధిలో వేర్వేరు రూపాల్లో 'రాజు'ల కృషి, పట్టుదల, సహకారం ఉన్నదని, రానున్న ఫోర్త్ సిటీలో సైతం అదే కొనసాగాలని ఆకాంక్షించారు. క్షత్రియుల్లోనూ పేదలు ఉన్నారని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తామని, అర్హులైనవారి వివరాలను ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. నిబద్ధత, కష్టపడేతత్వం, పట్టుదల ఉండే క్షత్రియుల సహకారాన్ని ప్రభుత్వం కోరుతున్నదన్నారు.చరిత్రలో క్షత్రియుల గొప్పదనానికి సంబంధించి అనేక ఉదాహరణలు ఉన్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో 1960వ దశకంలో వ్యవసాయంలో కొత్త వంగడాలను పరిచయం చేశారని, అప్పట్లో గ్రామంగా ఉన్న కొంపల్లి ఇప్పుడు నగరంగా వృద్ధి చెందిందని గుర్తుచేశారు. ఐటీ రంగంలో సత్యం రామలింగరాజు మొదలు మీడియాలో కూడా అనేక మంది క్షత్రియుల పాత్ర ఉన్నదని, ఇక ఫార్మా, మెడికల్, ఇండస్ట్రీ, రియల్ ఎస్టేట్.. ఇలా అన్నింటా వారి స్థానం కనిపిస్తుందన్నారు. ఆయా రంగాలు వృద్ధి చెందడానికి పెట్టుబడులొక్కటే కారణం కాదని, దాని వెనక కృషి, పట్టుదల, శ్రమ, కమిట్‌మెంట్, ట్రస్ట్, కష్టపడేతత్వం లాంటివి కూడా ఉన్నాయని, అందులో రాజులు ఏ రంగంలో ప్రవేశించినా తప్పకుండా రాణిస్తారనే గుర్తింపు లభించిందన్నారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీలో సైతం తాను క్షత్రియుల నుంచి ఇదే కోరుకుంటున్నానని, వారు అన్ని విధాలా

వివరాలు 2లో



### నేడు తిరుపతిలో పర్యటించనున్న

## సీఎం చంద్రబాబు

**తొలి అక్షరం/అమరావతి:ఆగస్టు 18:** ఏపీ సీఎం చంద్రబాబు రేపు తిరుపతి శ్రీ సిటీలో పర్యటించనున్నారు. శ్రీ సిటీలోని పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. శ్రీ సిటీలో 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభిం చనున్నారు. మరో 7 సంస్థలకు శంకుస్థాపన చేయనున్నారు. ఆయా సంస్థల ద్వారా రూ.900 కోట్ల పెట్టుబడితో 2,740 మందికి ఉపాధి లభించనుంది. మరో 1,213 కోట్ల పెట్టుబడికి ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోనుంది.రేపటి పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు శ్రీ సిటీ బిజినెస్ సెంటర్ లో పలు కంపెనీల సీఈవోలతో సమావేశం కానున్నారు. కాగా, చంద్ర బాబు రేపు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోనూ పర్యటించనున్నారు. ఇక్కడి సోమశిల ప్రాజెక్టును సందర్శించనున్నారు. సోమశిలలో వరదలకు దెబ్బతిన్న కట్ట పనులను పరిశీలించనున్నారు.

## కోల్‌కతా ఘటనపై నేడు సుప్రీంకోర్టులో విచారణ



**తొలి అక్షరం/కోల్‌కతా:ఆగస్టు 18:** కోల్ కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో నైట్ డ్యూటీలో ఉన్న ట్రెయినీ డాక్టర్ పై హత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.కాగా, ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరిం చింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో సోమవారం నాడు విచారణ జరగనుంది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరపనుందని సుప్రీంకోర్టు వెబ్ సైట్ లో తెలిపారు. ఈ బెంచ్ లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తో పాటు, జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా కూడా ఉన్నారు. కాగా, కోల్ కతా హత్యాచార ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించాలంటూ సీజేఐ డీవై చంద్రచూడ్ ను ఉద్దేశించి మోనికా సింగ్ అనే వైద్యురాలు ఓ లేఖలో విజ్ఞప్తి చేశారు. తక్షణమే నిష్పాక్షిక దర్యాప్తు జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని ఆమె అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

### కాంగ్రెస్ పెద్దలకు

## కేటీఆర్ లేఖ..



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు18:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ అంశంలో రైతుల పట్ల నమ్మకద్రోహానికి పాల్పడిందంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.ఈ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు లేఖాస్త్రం సంధించారు. తెలంగాణలోని లక్షలాది మంది రైతుల తరఫున ఈ లేఖ రాస్తున్నానని, రుణ మాఫీ చేస్తామన్న హామీ విషయంలో కాంగ్రెస్ సర్కారు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఘనంగా ప్రకటించారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉందని, అరకొర రుణమాఫీతో సరిపెడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో లక్షల సంఖ్యలో రైతులు ఉండగా, వారిలో రుణమాఫీ అందనివారే ఎక్కువమంది ఉన్నారని కేటీఆర్ వెల్లడించారు. ఆ రైతులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారికి రుణమాఫీ నిరాకరించారని ఆరోపించారు.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

**తొలి అక్షరం/హైదరాబాద్:ఆగస్టు 18:** ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో గత కొన్నిరోజులుగా తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాదు నగరాన్ని ఇవాళ కూడా వర్షం ముంచెత్తింది.నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తుండడంతో, పలు చోట్ల రోడ్లపైకి నీరు చేరింది. దాంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. వాహనదారులు అవస్తలు పడుతున్నారు. ఉప్పల్, హయత్ నగర్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్, తార్నాక, కోఠి, సోమాజిగూడ, నాంపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రహదారులు జలమయం కావడంతో ఎల్బీనగర్- చాదర్ ఘాట్ మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



## అభిషేక్ మను సింఘ్వీ అభ్యర్థిత్వాన్ని ఆమోదించిన రాష్ట్ర కాంగ్రెస్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు18:** గచ్చిబౌలిలోని షెర్టాన్ హెూటల్‌లో ఆదివారం సాయంత్రం సీఎల్పీ సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని ఆమోదించినందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలుపుతూ సీఎల్పీ తీర్మానం చేసింది.సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, అభిషేక్ మను సింఘ్వీ ఎమ్మెల్యేలు, సీనియర్‌నేతలు హాజరయ్యారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పోచారం శ్రీనివాసరెడ్డి, కాలే యాదయ్య తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేయనున్నారు.



# సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు18:** విద్యావ్యవస్థ పటిష్టంగా ఉంటే సమాజంలో బలమైన మార్పు సాధ్యమవు తుందని నొక్కిచెప్పిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఆ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.గతంతో పోలిస్తే బడ్జెట్‌లో నిధుల కేటాయింపుతో పాటు విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయడంపై స్వయంగా ముఖ్యమంత్రే ఫోకస్ పెట్టారని తెలిపారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, ఇందుకోసం రూ.5 వేల కోట్లను కేటాయించనున్నట్లు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి చీఫ్ గెస్టుగా హాజరైన డిప్యూటీ సీఎం ప్రసంగిస్తూ.. ఇందిరమ్మ రాజ్యానికి ఆయన ఆలోచనే స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు రాష్ట్రంలో నెలకొన్న ప్రజా ప్రభుత్వానికి ఆయన జీవితమే స్ఫూర్తి అని కొనియాడారు.ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అంబేడ్కర్ నాలెడ్జి సెంటర్లను నిర్మిస్తామని, అందులో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. దానిపై స్పష్టమైన నివేదికను ప్రభుత్వానికి ఇవ్వ గానే కార్యరూపం దాల్చేలా తాను చొరవ తీసుకుంటానని అన్నారు. ఇందిరమ్మ రాజ్యానికి పాపన్న జీవితమే ఆదర్శమని గుర్తుచేసిన డిప్యూటీ సీఎం.. రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం, ప్రజలు మెచ్చే పాలనను అందించడం, బడుగులకు అవకాశాలు ఇవ్వాలని ఆచరణ ద్వారా ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నకే దక్కుతుందన్నారు. ఆయన పుట్టిన ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి రూ.4.70 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. పాపన్న జీవిత చరిత్రపై రూపొందించిన పాకెట్ బుక్కును ప్రతి గ్రామానికి పంపాలని, విరివిగా ప్రజల వద్ద కు తీసుకెళ్లాలని, ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటా యిస్తుందని భరోసా ఇచ్చారు. ఒక కూలీగా జమిందార్ వద్దకు చేరి సహచరులందర్నీ యుద్ధానికి సిద్ధం చేశారని, ఈ సమాచారం లీక్ కావడంతో జమీందారు అందర్నీ బంధిస్తే ఇబ్బందులకు తలవంచకుండా స్నేహితులనే సైనికులుగా మార్చి జమీందారు కోటలను పాపన్న జయించారని గుర్తుచేశారు. వరంగల్ కోటనే కాక గోల్కొండ కోటనూ జయించారని, జమిందార్లతో పోరాటం ప్రాణానికే ప్రమాదమంటూ తల్లి వారించినా ప్రజల కోసం సిద్ధపడ్డారని తెలిపారు.హక్కులు, కోర్టులు, చట్టాలు లేని సమయంలోనే సర్వాయి పాపన్న ఎన్నో విజయాలు సాధించి స్ఫూర్తిగా నిలిచారని కీర్తించారు. సామాన్యులను కూడగట్టి సైనికులుగా తీర్చిదిద్దిన సర్దార్ పాపన్న... భారతదేశంలోనే బలమైన సైన్యం కలిగిన మొఘల్ చక్రవర్తులను ఓడించారని, సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆచరణ ద్వారా నిరూపించారని గుర్తుచేశారు.



## పేద 'రాజు'లకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

సహకరి,చాలని పిలుపునిచ్చారు.హాలీవుడ్‌తో పోటీ పడగలిగిన బాహుబలి కూడా ఒక రాజేనని, తనకు మంచి మిత్రుడైన రాంగోపాల్ వర్మ కూడా బాలీవుడ్‌కు ఎదిగారని గుర్తుచేశారు. కృష్ణంరాజు గురించి మాట్లాడుకోకుండా సినీ రంగాన్ని చర్చించలేమని గుర్తుచేసిన సీఎం రేవంత్... సైద్ధాంతికంగా కొందరు రాజకీయ నాయకులతో విభేదాలున్నా వారు స్నేహితులేనని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం పునఃప్రారంభించాలనుకుంటున్న నిజాం షుగర్ ప్యాక్టరీ ఇప్పుడు రాజుల చేతుల్లోనే ఉన్నదని, పన్నెండేళ్లుగా పరిష్కారం కానిది ఇప్పుడు కొలిక్కి వస్తున్నదని, వారి సహకారంతోనే తొందర్లో అది రీ-ఓపెన్ అవుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న యంగ్ ఇండియా తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీకి కో-చైర్మన్‌గా శ్రీనివాసరాజునే నియమించామని గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీలో సైతం రాజులకు తగిన ప్రయారిటీ ఉన్నదని, అందువల్లనే టికెట్ రాకపోయినా కర్ణాటకలో పార్టీని అధికారంలోకి తెచ్చిన బోసురాజు కృషిని గుర్తించి రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా ఆయనకు మంత్రి పదవి ఇప్పించారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. తెలంగాణలో పదేండ్ల పాటు పార్టీ కష్టకాలంలో ఉన్నా తన శక్తిని ధారపోసి ఇప్పుడు పవర్‌లోకి వచ్చేలా చేయడంలో బోసురాజు కృషి ఉన్నదన్నారు. రానున్న రోజుల్లో నాగరాజు లాంటి వ్యక్తికి కార్పొరేటర్ పదవి ఇచ్చి ఆ తర్వాతి దశలో ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి అడుగు పెట్టేందుకు తాను చొరవ తీసుకుంటానని అన్నారు. ఇంకా ఎవరైనా రాజులకు రాజకీయాల్లో అవకాశాలు కావాలంటే తన దృష్టికి తేవచ్చన్నారు. ఇప్పుడు మన ముందు కేంద్ర మంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాసవర్మకు పార్టీలో లాయల్టీ ఉన్నదని, నిబద్ధత ఉన్నదని కానీ డబ్బులు మాత్రం లేవని, అయినా కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కిందని, పార్టీ వేరైనా వెంటనే ఫోన్ చేసి అభినందించానని గుర్తుచేశారు.రాజుల్లో పేదలు కూడా ఉన్నారని, వారి వివరాలను ప్రభుత్వానికి అందిస్తే సంక్షే పథకాలను వారికి కూడా వర్తింపజేసేలా తాను చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. నిర్మాణ రంగంలో రాజులకు ఉన్న అనుభవాన్ని రంగరించి క్షత్రియ భవన్‌ను అద్భుతమైన కట్టడంగా మల్చాలని, ఆ భవన్‌లోనే మరోసారి మనం కలుసుకుందామని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కీలక బాధ్యతలు



**తొలి అక్షరం/హైదరాబాద్: ఆగస్టు 18:** హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు. భవిష్యత్ తరాలకు పాపన్న స్ఫూర్తి గాథలు తెలియాలని అభిప్రాయపడ్డారు. సర్వాయి పాపన్న స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని కీలక వ్యాఖ్యలు చేశారు.పర్యాటక కేంద్రం నిర్మాణానికి రూ.4.70 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దీని బాధ్యత మంత్రి పొన్నం ప్రభాకర్ అని సూచించారు. ఇక అంతేకాదు.. సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర గురించి ప్రజలకు తెలిసేలా పాకెట్ పుస్తకాలను ముద్రిస్తామని కీలక ప్రకటన చేశారు. ఇందిరమ్మ రాజ్యానికి కూడా సర్వాయి పాపన్న ఆలోచనలే మార్గదర్శకం అని అన్నారు. సర్దార్ పాపన్న చరిత్ర చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. గోల్కొండను కూడా దాదాపు 6 సంవత్సరాల కాలం పాటు పాలించాడంటే చాలా గొప్ప వీరుడనే చెప్పాలి.

## తెలంగాణలో ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులు..!

**తొలి అక్షరం/హైదరాబాద్: ఆగస్టు 18:** తెలంగాణ ఆర్టీసి త్వరలో ఎలక్ట్రికల్ బస్సులు ప్రవేశ పెట్టనుంది. ఈ ఎలక్ట్రికల్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్-హైదరాబాద్, నిజామాబాద్-హైదరాబాద్ మార్గాలలో నడపాలనీ ఆర్టీసీ నిర్ణయించింది.సూపర్ లగ్జరీ పేరుతో తీసుకు రానున్న ఈ బస్సులు ఇప్పటికే కరీంనగర్ డిపోకు 35, నిజామాబాద్ డిపోకు 13 చేరుకున్నాయి. ఈ బస్సులను ఆర్టీసీ ప్రయివేటు సంస్థ నుంచి అద్దెకు తీసుకుంది. అయితే ఇప్పటికే హైదరాబాద్ లో సిటీ బస్సులుగా, హైదరాబాద్- విజయవాడ మధ్య అంతరాష్ట్ర సర్వీసులుగా నడిపిస్తోంది. ఈయవన్నీ మెట్రో డీలక్స్ బస్సులు కాగా ప్రస్తుతం సూపర్ లగ్జరీ బస్సులను నడిపించనుంది.త్వరలోనే వీటిని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నారు. ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సులఎ ఎక్కువగా ఉండటంతో వీటి నిర్వహణకే అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. అటు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొత్త బస్సులు కూడా కొనుగోలు చేయలేక పోతోంది. ఈ బస్సుల్లో డ్రైవర్లుగా బస్సు తయారీదారు సిబ్బందే ఉండగా, కండక్టర్లుగా మాత్రం ఆర్టీసీ సిబ్బంది ఉంటారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం..









**తొలి అక్షరం/పరకాల, ఆగస్టు 18 :** తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో రూ.5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు, రూ.11.74 కోట్లతో అమృత్ 2.0 పథకానికి సంబంధించిన పనుల ప్రారంభోత్సవానికి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా పరకాలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, తదితరులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. మున్సిపాలిటీ ఆవరణలో అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో పరకాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు.అనంతరం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. హైదరాబాద్ లో కూడా టెక్స్టైల్ పార్క్ తో పాటు అభివృద్ధి అంశాలపై సమీక్షించినట్లు చెప్పారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ తో ఈ ప్రాంత అభివృద్ధి రూపురేఖలు మారనున్నాయని అన్నారు. రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కొరియా పర్యటనకు వెళ్ళిన ముఖ్యమంత్రి టెక్స్టైల్ పార్క్ కు సంబంధించి పెద్ద కంపెనీలతో చర్చలు జరిపారని, ఆయా సంస్థల ప్రతినిధులు కొద్ది రోజుల్లో ఇక్కడ పర్యటించి టెక్స్టైల్ పార్కులో పరిశ్రమలు పెట్టడానికి సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇది శుభవార్త అని అన్నారు. వరంగల్, హనుమకొండ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారికి భూ సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం విలువైన భూములు అనేది వాస్తవమని, ప్రజలకు, రైతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా పరిహారం అందిస్తామన్నారు. భూములు ఇస్తున్న రైతులకు మంచి పరిహారం అందిస్తుందని, ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజలకు రైతులకు అనుకూలంగా ఉండే విధంగా మంచి పరిహారం అందించాలని ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. హైవే కోసం భూములు ఇస్తున్న రైతులకు 40 శాతం వరకు పరిహారం అందించినట్లు పేర్కొన్నారు. మిగతా పరిహారాన్ని అందించేందుకు స్థానిక శాసనసభ్యులు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి రాబోయే కొద్ది రోజుల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం కావాల్సిన మొత్తం ఏరియాను కేంద్ర ప్రభుత్వానికి, ఎన్.హెచ్ కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేయనున్నట్లు తెలిపారు. వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తుందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జల యజ్ఞం కార్యక్రమంలో భాగంగా కోనయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ కోసం సుమారుగా రూ. 41 కోట్లను మంజూరు చేశారని చెప్పారు. పనులను పూర్తి చేసేందుకు ఏజెన్సీని కూడా ఫైనల్ చేశారని అన్నారు. అప్పుడు ఒకపక్క గోదావరి పరివాహక ప్రాంతం, మరో పక్క కృష్ణా పరివాహక ప్రాంతంలోని రిడ్జ్ లో ఈ లిఫ్ట్ ఉంటుందని, కాకతీయ కెనాల్ మీద లిఫ్ట్ ఏర్పాటు చేయడం కోసం ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. దానికి సంబంధించిన డ్రైన్ సరైన వెడల్పు, పొడవు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం రూ.4కోట్లతో పనులను సరైన విధంగా టెక్నికల్గా చేపట్టలేదన్నారు. భవిష్యత్తుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన విధంగా డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామాలకు పట్టణాలకు మంచినీరు అందించేందుకు అమృత్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించాల్సి ఉండగా ఆనాటి ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీటిని అందిస్తామని అన్నారని తెలిపారు. ఇటీవల మిషన్ భగీరథ కు సంబంధించి సర్వే నిర్వహించగా 51శాతం మంచి నీరు రావడం లేదని ఆ సర్వేలో తేలిందన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు, ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీటిని తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. దీనిలో భాగంగానే 11 కోట్లకు పైగా నిధులతో పరకాలలో అమృత్ పథకానికి ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. అభివృద్ధిని సంక్షేమాన్ని సమతులంగా రాష్ట్రంలో చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మంజూరైన 11 కోట్ల రూపాయలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, డ్రైనేజీ, తదితర అభివృద్ధి పనులను పూర్తిస్థాయి వివరాలతో కూడిన ప్రగతి నివేదికతో చేపడితే బాగుంటుందని అన్నారు. మెగా టెక్స్టైల్ పార్క్ కోసం భూముల కోల్పోయిన రైతులకు ఇండ్లను కేటా స్తామని ముఖ్యమంత్రి ప్రకటించా రని వెంటనే వారి పేర్ల జాబితాను అధికారులు రూపొందించి ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ మూడో వారంలో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. మెగా జాబ్ మేళా తో టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై ఇంచార్జ్ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టిని పెట్టారని అన్నారు. ఉమ్మడి జిల్లాను మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ నేషనల్ హైవే కోసం పరకాల నియోజకవర్గ పరిధిలో భూ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. భూములు ఇచ్చిన ఆయా గ్రామాల రైతులకు పరిహారం అందించినట్లు తెలిపారు. మిగతా రైతులకు పరిహారం అందించనున్నట్లు పేర్కొన్నారు. పరిహారం విషయంలో ఆయా గ్రామాల రైతులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా వరద ముంపు ప్రభావం తప్పేవిధంగా పరకాలలో నాలా విస్తరణ పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం పరిధిలో కోనాయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, నేషనల్ హై వే ఉన్నాయన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు సంబంధించి ఐదు కంపెనీలతో ఎం ఓ యు లు అయ్యాయని పేర్కొన్నారు. 52 కంపెనీలతో ఒప్పందాలు కానున్నాయని తెలిపారు. పరకాల మున్సిపల్ ఛైర్ పర్సన్ అనిత, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, మున్సిపాలిటీ కమిషనర్ నరసింహ, తహసిల్దార్లు, ఇతర శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పివీ ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలు



పివీ ప్రభాకర్ రావు
పివి గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఛాంబర్స్ కమిటీ చైర్మన్



పింగళి వెంకటేశ్వరరావు
ఫెడరేషన్ ఆప్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు



డా.పస్తం సైదులు (అనువంశిక ఆయుర్వేద వైద్యులు)
టీవైజేఎఫ్ జిల్లా అధ్యక్షులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఆగస్టు18:** భారతదేశ మాజీ ప్రధానమంత్రి పివీ నరసింహారావు, తనయుడు పివి గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఛాంబర్స్ కమిటీ చైర్మన్ పివీ ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలను వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ఆప్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు, టీవైజేఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పస్తం సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీవీ ప్రభాకర్ రావు మిత్రుడు ఫెడరేషన్ ఆప్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... భారత దేశానికే వన్నెతెచ్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తనయుడు పీవీ ప్రభాకర్ రావు రాజకీయ ప్రవేశానికి దేశం నలుములన ఆహ్వానాలు వస్తున్నాయని అన్నారు. మాజీ ప్రధాని తనయుడిగా చదువుకున్న మేధావిగా అన్ని వర్గాలను కలిసి నడిపించే సత్తా పీవీ ప్రభాకర్ రావు కి ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం మోదీ మన్నలతో రాజకీ యంగా ముందుకు సాగుతున్న సమయంలో ఆసన్నమైన్నదని అన్నారు.



## డబ్బుతో గాలం..! భాజపాపై హేమంత్ ధ్వజం




**తొలి అక్షరం/రాంచీ,ఆగస్టు 18 :** ఝార?ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపయీ సోరెన్ భాజపాలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామాలు జరగడం గమనార్హం.ఈ క్రమంలోనే జేఎంఎం నేత, సీఎం హేమంత్ సోరెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజల్లో చీలిక తెచ్చేందుకు భాజపా యత్నిస్తోందని, డబ్బుతో ఎమ్మెల్యేలకు గాలం వేసేందుకూ ఆ పార్టీ వెనుకాడబోదని ఆరోపించారు.''ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీల్లో విషాన్ని వ్యాప్తి చేసి.. వారు పరస్పరం పోట్లాడుకునేలా.. అస్సాం, మహారాష్ట్ర, గుజరాత్‌ల నుంచి కొంతమందిని భాజపా ఇక్కడ దించింది. సమాజంలో విభజనలు తేవడమే కాదు.. కుటుంబాలు, పార్టీలనూ విచ్ఛిన్నం చేసే పనిలో పడింది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ఆ పార్టీకి అలవాటే. డబ్బు విషయమే వస్తే.. రాజకీయ నాయకులు పార్టీలు మారేందుకు ఎక్కువ సమయం పట్టదు'' అని గోడ్డా జిల్లాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సీఎం హేమంత్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రతిపక్ష పార్టీ నిర్ణయిస్తుందని, ఎన్నికల సంఘం కాదని విమర్శించారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో భాజపా తుడిచిపెట్టుకుపోతుం దన్నారు.మరోవైపు.. తనకు జేఎంఎంలో అవమానాలు జరిగాయంటూ చంపయీ సోరెన్ ఇప్పటికే ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నందునే ప్రత్యామ్నాయం కోసం చూడాల్సి వచ్చిందన్నారు. అయితే, భాజపాలో చేరికపై స్పష్టత ఇవ్వలేదు.

## రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ నేతలే అంటున్నారు : మాజీ మంత్రి హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్: ఆగస్టు 18 :** 'మీ పార్టీ ప్రజా ప్రతినిధులే రుణమాఫీ కాలేదు అంటున్నారు. ఇప్పుడు ఎవరు రాజీనామా చేయాలో... ఎవరు ఏటిలో దూకి చావాలో... ఎవరికి చీము నెత్తురు లేదో...ఎవరు అమర వీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాయాలో... ఎవరు రాజీనామా చేయాలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని' అని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ట్విట్టర్ వేదికగా సీఎంపై ఫైర్ అయ్యారు. కోదండ రెడ్డి, కోదండరాం రెడ్డి, ఆది శ్రీనివాస్ ముగ్గురు ఒప్పుకుంటున్నది రుణమాఫీ సంపూర్ణంగా కాలేదని.తాను అదే చెప్పానని, రాష్ట్రంలో పాక్షికంగా మాత్రమే రుణమాఫీ జరిగింది అని అన్నారు. 31 వేల కోట్లు అని చెప్పి 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని తానంటే ఎందుకు రంకెలేస్తున్నారని నిలదీశారు. రుణమాఫీ పూర్తయి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎందుకు నిరసనలు తెలుపుతున్నారని, ఎందుకు సీఎం, ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతీ అంశాన్ని రాజకీయ కోణంలో చూడటం, తొండి చేసైనా తామే గెలిచినం అనే వైఖరి ప్రదర్శించడం అవివేకం అవుతుందన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి, రుణమాఫీ ప్రక్రియను తూతూ మంత్రంగా కాకుండా సమగ్రంగా పూర్తి చేయాలని, రైతులందరికీ న్యాయం చేయాలని కోరారు.

# సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా రమేష్ నాయక్



తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు18: సేవాలాల్ సేన నర్సింహులపేట మండల అధ్యక్షుడిగా గుగులోతు రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో నిర్వహించిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ....గిరిజనుల పది శాతం రిజర్వేషన్ పెంపునకు సంబంధించిన జీవో నంబర్ 3కి ప్రభుత్వం వెంటనే చట్ట బద్ధత కల్పించాలని,గిరిజనులకు ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటుచేయాలని, నూతనంగా ఏర్పడిన గిరిజన పంచాయతీలనురెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.మంత్రివర్గంలో గిరిజనులకు స్థానం కల్పించాలన్నారు.తన సేవలు గుర్తించి మండల అధ్యక్షుడుగా నియమించిన సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర కో కన్వీనర్ వెంకన్న నాయక్,జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ గ్రామాన ఝాన్సీమ్మా పుట్టినరోజు వేడుకలు

**- గ్రామ పార్టీ అధ్యక్షులు ఉపేందర్ - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి వెంకన్న**



తొలి అక్షరం/పెద్దవంగర,ఆగస్టు18: వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఘనంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,నమ్మినవారికి అండగా నిలబడే వ్యక్తిత్వం,మంచి మనసున్న మహారాణి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం గ్రామపార్టీ అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్ మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,వారికి ఆ భగవంతుని దీవెనలు నిండుగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి.చట్టు యాకన్న. భాషబోయిన యాకయ్య. మలే మోహనరావు.యువజన సంఘాల నాయకులు, పాక అనిల్. బొల్లు అరుణ్. బండారి నారాయణ.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకపోతున్నము

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య**

తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు18: వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తక్షశిల జూనియర్ కళాశాలలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను గ్రామస్థాయి వరకు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం కృషి చేస్తుందని స్పష్టం చేశారు తెలంగాణ అంబేద్కర్ సంఘాన్ని గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో పున నిర్మాణం చేయాలని నిర్ణయించ నైనది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించేంతవరకు తెలంగాణ అంబేద్కర్ సంఘం సమరశీల పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు విద్య వైద్య రంగాలలో ప్రభుత్వము ప్రైవేటు రంగాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు ఎస్సీల జనాభా నిష్పత్తి ప్రకారము రిజర్వేషన్ల సౌకర్యం కల్పించేంతవరకు కూడా రాష్ట్రంలో ప్రజాసంఘాలతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు రాష్ట్ర కార్యదర్శి తుదూరీ ఎల్లయ్య అధికార ప్రతినిధి తుమ్మల సదానందం హనుమకొండ జిల్లా కన్వీనర్ నమిండ్ల రవీందర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల మహేష్ ప్రజా సంఘాల నాయకులు వల్లందాస్ కుమార్ మామిండ్ల చెన్నయ్య జిల్లా కార్యదర్శి తాటికాయల వివేక్ నాయకులు చింతా మురళి హనుమకొండ సుధాకర్ దబ్బేట యాలాద్రి మంద అమరేందర్ సంకినేని అనిల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ఆర్గనైజర్ జాటోత్ హుస్య అజ్మీర చందు అశోక్ ఎల్ మోహన్ భూఖ్య రాజేందర్ నరేష్**

**- ప్రిన్సిపల్ సత్యనారాయణ టీచింగ్ బృందం ఆధ్వర్యంలో**



తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు18:మరిపెడ మండలం కేంద్రంలో ఉన్న అటువంటి కనకదుర్గ ఫంక్షన్ హాల్లో ఈరోజు 2010 - 2011 (టిఎస్టీడబ్ల్యూఆర్ఎస్) గురుకుల పాఠశాల విద్యార్థులు గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలుసుకోగానే వారి ఆనందానికి అవధులు లేవు ఒక్కొక్కరు మంచి మంచి స్థానాలలో జాబులు చేసుకుంటూ మరి కొంతమంది ప్రైవేట్ జాబులు చేసుకుంటూ చిన్నచిన్న చేతివృత్తులు చేసుకుంటూ జీవిస్తున్నారు చాలా రోజుల తర్వాత అందరూ ఇలా కలవడం బాగుంది అని అందరూ హర్షం వ్యక్తం చేశారు ఎవరు ఎంత పెద్ద పొజిషన్లో ఉన్న చిన్ననాటి స్నేహితులు అందరూ ఒకచోట చేరగానే ఆ ఆనందమే వేరే ఉంటుంది అంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ ఈరోజును చాలా సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,స్కూల్ టీచర్లు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# మరిపెడలో సజావుగా సాగుతున్న టిఆర్పిఎస్ ఎన్నికలు

**- భారీగా ఓటింగులో పాల్గొన్న పద్మశాలీలు**





తొలి అక్షరం/ మానుకోట, ఆగస్టు18: మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక రామాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు.ఓటు హక్కు వినియోగించుకునేందుకు వరసలో నిలబడిన పద్మశాలి కుల సభ్యులు.ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలైన బ్యాలెట్ ఓటింగ్ కొరకు క్యూ లైన్ లో నిలబడి శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకుంటూన్న పద్మశాలి కుల సభ్యులు.ఈ సందర్భంగా మరిపెడ మండల కుల పెద్దలు,కుల సభ్యులు మాట్లాడుతూ...మునుపెన్నడూ జరగని విధంగా బ్యాలెట్ పేపర్ తో ప్రజాసామ్య భద్దంగా జరుగుతున్న ఈ ఎన్నికలు ఎలాంటి అపోహాలు లేకుండా ఇష్టమైన నాయకునికి వారు ఓటు వేసుకునే విధంగా మొదటిసారి పద్మశాలి కుల సంఘాలు మొదలు పెట్టినాయని ఈ విధానంలో సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ దక్కిందన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ విషయంలో పద్మశాలిలు అందరు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అలాగే ఎన్నికల్లో విజయం పొందిన సంఘ నాయకులు రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామంలో నివసిస్తున్న కుల సభ్యుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలని కోరారు.పద్మశాలి కులాల్లో చాలామంది నిరుపేదలు ఉన్నారని,వారికి మన కుల సంఘం తరుపున సాధ్యమైన సహాయం అందించి వారికి చేయూతను అందించాలని కోరారు.పద్మశాలి చేనేత కులాల్లో ఆత్మహత్యలు జరుగుతున్న విషయాలు మనందరం రోజు పేపర్లలో చూస్తున్నామని ముందు ముందు పద్మశాలి కులాల్లో ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగకుండా పేదవారిని గుర్తించి వారికి ప్రభుత్వం నుండి ప్రభుత్వ రాయితీ రుణాలు ఇప్పించి ఆదుకోవాలని,గత నాయకుల్లా కాకుండా పద్మశాలి సమాజ అభివృద్ధికి నిత్యం శ్రమించి పద్మశాలి సమాజాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేలా సంఘ నాయకులు అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.పదశాలిలు కుల వృత్తిపై మక్కువతో కుల వృత్తిలో కొనసాగుతున్న వారికి కూటికి గుడ్డకు ఎల్లక కటిక దరిద్రాన్ని అనుభవించుతున్న కుటుంబాలు చాలా ఉన్నాయని,వారిని గుర్తించి సంఘం సభ్యులు మేమున్నామనే భరోసా వారికి కలిపించాలని,ఇప్పుడు గెలిచే సంఘ నాయకులు అలాగే విజయం దిశగా పయనించి ఓటమిని చవి చూసిన పెద్దలు కూడా పద్మశాలి సమాజ అభివృద్ధికి పాటుపడాలని గెలుపోటము లనేవి సహాజము,గెలుపు ఇద్దరినీ వరించలేదు కాబట్టి ఇద్దరూ నాయకులు సమన్వయంతో పద్మశాలి సమాజ అభివృద్ధికి ఇద్దరు కలిసి పని చేయాలని కోరారు.పద్మశాలి కుల వృత్తిలో కొనసాగుతున్న వారు వారి బిడ్డలను ఉన్నత చదువులు చదివించాలని ఉన్నా చదివించే పరిస్థితిలో వారి ఆర్థిక పరిస్థితులు లేకపోవడంతో 10-12 వరకు చదివించినారని,వారికి ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితిలో చాలామంది పద్మశాలి యువత కొట్టుమిట్టాడుతున్నారని వారికి ఉపాధి అవకాశాలు అందివచ్చేలా ప్రతి మండల కేంద్రంలో ఒక టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేయించేలా ప్రభుత్వాలతో కోట్లాడి పద్మశాలి యువతను ఆదుకోవాలని ఈ విషయాల్లో సంఘం పెద్దలు ఆత్మీయ సోదర భావం కలిగి అందరినీ ఆదుకునే గుణం కలిగి ఉండాలని అన్నారు.

# నేటి తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మురళి నాయక్

**- మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్**

తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు18: నెల్లికుదురు మండల పరిధిలో జరిగే తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాల్గొననున్నాట్లు మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఒప్రకటనలోతెలిపారు.నెల్లికుదురు మండల కేంద్రంలోని తార్ సింగ్ బావి,జామతండా,నల్లగుట్ట తండా, రత్తి రామ్ తండా, బంజరుల పండుగ తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరవుతున్నారని,సాయంత్రం 3 గంటలకు తారసింగ్ బావి తండా,సాయంత్రం 3:30లకు జామ తండా,సాయంత్రం4 గంటలకు నల్లగుట్ట తండాలో జరిగే తీజ్ ఉత్సవాల్లో పాల్గొంటారని ఈ ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మాజీ సర్పంచ్లు మాజీఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ,మహిళా నాయకులు, మహిళా ప్రతినిధులు, బీసీ సెల్, ఎస్టీ సెల్, ఎస్సీ, సెల్ అనుబంధ సంఘల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యక్రమాల్లో పాల్గోని విజయవంతంచేయాలని ఆయన కోరారు.





# నవత ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షునిగా సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్టు18: మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల నుండి నవత ఆటో యూనియన్ పలు ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఓ మంచి గుర్తింపు పొందింది. అలాంటి నవత ఆటో యూనియన్ కు ఆదివారం గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజి త్ రెడ్డిని యూనియన్ ఎన్నుకోవ డంజరిగింది ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎంపికైన రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వంనుండి ఆటో డ్రైవర్లకు అందే ప్రతి లబ్ది చేకూరేలా అందేలా కృషి చేస్తా నని అన్నారు.తర్వాత నవత ఆటో యూనియన్ అధ్యక్షు డు మొదం సురేష్ మాట్లాడుతూ డ్రైవర్లకు హెల్త్ కార్డులు,ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు, ఇళ్ల స్థలాలు,ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యాలు ప్రభుత్వం నుండి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవత ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు వడ్ల కొండ శ్రీను,ప్రధాన కార్యదర్శి పొదిల సుభాష్, శ్రీరంగం శ్రీనివాస్,నవత ఆటో యూనియన్ సభ్యులు బానోత్ బద్రు,వుల్లేరావు ప్రభాకర్, ఆటోయూని యన్సభ్యులు పిట్టల బిక్షపతి, కుమార్, సలీం,అమీర్ స్వామి,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే డిమాండ్లను నెరవేర్చుకోవాలి

**- మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్**



తొలి అక్షరం/ నర్సింహులపేట, ఆగస్టు18: ఐక్యతతోనే డిమాండ్లను నెరవేర్చుకోవచ్చని మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుని ఎన్నికలో భాగంగా ఓటు వేయడానికి నెల్లికుదురు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పద్మశాలీల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు.పనిచేసే వారికే పట్టం కట్టాలని పద్మశాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే వ్యక్తిని గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్, గ్రామ అధ్యక్షుడు మేకల యాకయ్య,ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్,పోప మండల అధ్యక్షుడు కొండబత్తిని రవికుమార్,పెండెం సూరయ్య, జంజిరాల నర్సయ్య,కొండబత్తిని సోమయ్య,మేక శ్రీనివాస్,చిలకమారి మహేష్,వెన్నం వెంకన్న,వెన్నం ప్రదీప్,కొండబత్తిని వెంకన్న,కొండబత్తిని రమేష్,మేకల సుధాకర్,కోట ఉమేష్,పెండెం వెంకన్న,కస్తూరి వెంకన్న,మేకల మల్లయ్య,చెన్న సాగర్ తదితరులు ఉన్నారు.

# బహుజన వాది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి**



తొలి అక్షరం/మానుకోట,ఆగస్టు18: మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతిని ఓబీసీ మోర్చా బీజేపీ మండల అధ్యక్షులు రజనీకాంత్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పులి శ్రీను సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి తను చేసిన సేవలను గుర్తించుకోవాలన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లా ఖిలషాపూరులో ఆగస్టు 18-1650 లో ఆయన జన్మించారన్నారు.ఆయన పోరాటాలతోనే ఆయన జీవితం మొదలైందని,తన గెరి ల్లా దాలంతో సైన్యంపై దాడి చేయించి తన రాజ్యాన్ని స్థాపించుకున్నాడని అన్నారు.సర్వాయి పాపన్న ఎల్లమ్మ తల్లి భక్తులని అలాగే శివుడన్న పరమ భక్తి చూపేవాడని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొట్ట మొదటిగా బహుజన వాదాన్ని చాటి చెప్పిన వీరుడని,ఆయనకు ప్రజలు బహుజన వీరుడు,బహుజన చక్రవర్తి,బహుజన నాయకుడుగా ప్రజలు కొనియాదేవారని గుర్తు చేశారు.సర్వాయి పాపన్న గౌడ్ బీసీ హక్కుల కొరకు ఎన్నో పోరాటాలు చేసినారని,వారు చేసిన పోరాటాల ఫలితంగా నేడు గౌడన్నలు హక్కులు పొందగలుగుతున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగాధర్,పరికిపాడ్ల అశోక్,విశ్వ హిందూ పరిషత్ విష్ణు,జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఝాన్సమ్మ జన్మదిన వేడుకలు

**- కేకు కట్ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్**

తొలి అక్షరం/పెద్దవంగర,ఆగస్టు18: పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను పెద్దవంగర మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. భాగంగా మండల పార్టీ కార్యాలయం నుంచి ఝాన్సమ్మ జెండాలను చేతపట్టుకొని జై ఝాన్సమ్మ నినాదాలతో,బాణాసంచా కాల్చి,డీజే మోతలతో అంబేద్కర్ సెంటర్ లో ర్యాలీగా బయలుదేరి భారీ స్థాయిలో ఉన్న కేక్ కట్ చేసి,ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుని జన్మదినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మాండ్లు తిరుపతిరెడ్డి. టి పి సీసీ. మాజీ సభ్యులు కేతేరెడ్డి నీరంజన్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి విజయపాల్ రెడ్డి. ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్.మండల కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ అధ్యక్షులు సీతారామ్ నాయక్.పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ వేణు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు,మండల యూత్ అధ్యక్షులు బీస్ హరికృష్ణ,ప్రధానకార్యదర్శి ఓరుగంటి శతీష్,మండల ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టపురం ఏకాంతం



**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు18:** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన పట్టపురం ఏకాంతం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటామని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ అభివృద్ధికి పాటుపడతానని ఏకాంతం తెలిపారు బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కష్టపడతానని అన్నారు.

## కల్లేడ అర్‌డిఎఫ్‌కు గవర్నర్ రాక

**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు18:** కల్లెడ అర్డిఎఫ్ వనిత అచ్చుత పాయి జూనియర్ కళాశాలలో ఈ నెల 21 న అచ్యుత పాయి ఉపాద్యాయుల నివాస సముదాయమును ప్రారంభించనున్న త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఈ కార్యాక్రమంలో కెఅర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే అనంత పాయి,అర్డిఎఫ్ సెక్రటరీ అడ్డాల వెంకట కిరణ్ పాల్గొని అదే విధంగా వృత్తి విద్యా కోర్సులను ప్రారంభం చేయనున్నారు అని కళాశాల ప్రిన్సిపల్ అడేపు జనార్దన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గోని విజయవంతం చేయగలరని కోరారు.

## శ్రీదేవి సినీ అవార్డు గ్రహీత డా.ఎన్. ఇందిర





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు18:** ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ నిర్వహణలో సంఘ సేవకు రాలు రొమాంటిక్ సింగర్ డా.ఎన్. ఇందిర సేవలను గుర్తించి శ్రీదేవి సినీ అవార్డు -2024 ను అందజేస్తున్న సినీ నటులు మా ఈసీ మెంబర్ డా.చింతకుంట మాణిక్ రావు, సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ డా. అంజనీ కుమారి, సినీ గాయని దర్శకురాలు డా.సంధ్యా వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ కాలేజ్ అఫ్ జర్నలిజంలో ఘనంగా 27 వ అన్నివర్సరీ వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు18:** ఏపీ కాలేజ్ అఫ్ జర్నలిజం లో ఘనంగా 27వ అన్నివర్సరీ వేడుకలు ఆదివారం జరిగాయి.ఈ కార్యక్రమంలో ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం చైర్మన్ సతీష్ చందర్ ,ప్రిన్సిపల్ గౌరీ,డైరెక్టర్ కిషన్ చందర్,జర్నలిస్ట్ క్రాంతి కుమార్,జర్నలిస్ట్ ధరణి,జర్నలిస్ట్ రవీందర్,జర్నలిస్టులు పాల్గొన్నారు.



# చెక్కుల పంపిణీలో ఒంటెద్దు పోకడ

**- ఆ నలుగురికే ప్రాధాన్యత**

**- సమాచారం ఇవ్వకుండా కొందరికే ప్రాధాన్యత**




**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు18:** పార్టీ సీనియర్ నాయకులను పక్కకు పెట్టి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులే ఒంటెద్దు పోకడ జరుగుతున్న ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో ఇటీవల చోటు చేసుకుంది.పార్టీ కోసం గత తొమ్మిది సంవత్సరాలు కష్టపడి ఉన్న నాయకులను పక్కనపెట్టి పార్టీలో కొందరు నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం మండలంలో చర్చనీయాంశమైంది. మండల స్థాయి నాయకులకు,జిల్లా స్థాయి నాయకులకు సమాచారం ఇవ్వకుండా కేవలం "నలుగురు వ్యక్తులే" మండలంలో చక్రం తిప్పుతున్నట్లు పార్టీ కార్యకర్తలే ఆరోపించడం పలు విమర్శలకు తావిస్తుంది.ఇదే అంశంపై డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని కార్యకర్తలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలే బహిరంగంగా ఆరోపిస్తున్నారు.మండల పార్టీలో "నలుగురు వ్యక్తులే' చలమణి అవుతూ పార్టీలో అంతర్గత కొమ్ములాట్లకు వీరే కారణమని పలు గ్రామాల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి.అంతేగాక మండల పార్టీని భ్రష్టు పట్టిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పార్టీ నాయకులు మారతారో లేదో వేచి చూడాల్సిందే.

# నేడు రక్షాబంధన్

**- అన్నాచెల్లెళ్ళఅనుబంధానికి ఆత్మీయ ప్రతీక**





**తొలిఅక్షరం/నెల్లికుదురు,ఆగస్టు18:** అన్నా చెల్లెలి బందానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి రక్ష బందన్ ను రాఖీ పౌర్ణమి రాఖీ పండుగ అని అంటారు.ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి నాడు ఈ పండుగ ను జరుపుకొంటారు. ఈ పండుగ పై ప్రత్యేక కథనం తొలి అక్షరం పాఠకుల కోసం నెల్లికుదురు మండల శ్రీరామగిరి గ్రామానికి చెందిన కవి రచయిత బొమ్మిడి వినోద రెడ్డికలం నుండి జాలువారిన అక్షరాలు,మానవ బంధాలు అనుబంధాలుఅమ్మానాన్నల ప్రేమ అంతులేనిది,నింగికి నేలకు ఉన్న బంధం విడిపోదు,వృక్షాలకు మానవునికి ఉన్న సంబంధం,అంతులేని బంధంఅక్క చెల్లెల్లు,అన్న తమ్ముళ్లుమామా అల్లుళ్లుఈ బంధాలు శాశ్వతమైనవి, రక్షాబంధన్ తో అన్నాచెల్లెళ్ల అనుబంధాలు ముడి పడతాయి అంతులేని అనురాగం అన్నయ్యచెల్లిపోని మమకారం చెల్లెమ్మఅన్నా చెల్లెల అనుబంధంఇది జన్మజన్మలకు రుణ అనుబంధం,నింగి నేల ఉన్నంతవరకు సూర్యచంద్రునిన్నంతవరకుఈ అన్నా చెల్లెల అనుబంధం ఉంటుంది, పురాణ కాలంలోపురుడు పోసుకొనిశిశుపాలు సభలోకృష్ణుని తులానాడిన వైనంశ్రీకృష్ణుడు ఆవేశంతో సుదర్శనాన్ని విడిచిన క్షణంచీర కొంగు చింపి కట్టుకట్టగా అలనాటి కృష్ణుడు అభయమే ద్రౌపదికి రక్షగాకకష్ట సమయాల అన్నా కృష్ణ అనగానే రక్షణ భారం వేసుకున్న గా అలనాటి నుండి ఆరంభమైనదే రక్షాబంధన్శశిదేవి దేవరాజుకు రక్షకట్టి పంపిన క్షణంరాజు పురుషోత్తమునికి రుక్సానా రాఖి కట్టిన దినంఅన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్.మధుర బంధం కోసం మరలా మరలాపుడదాం మనం,మాయని మమత బంధం మనదేనని మరీ మరీ చాటుదాం ,పున్నమి రోజతో పరిదవిల్లుతున్నది పరమ పవిత్ర పర్వదినం ,పేగునంటి నడిచొచ్చిన పేగుకై పరి తపించే పావన సంబంధం ,అమ్మానాన్నలతో ఆనందాలను అనుభవించేటి ఆత్మీయ బంధం, అన్నాచెల్లెల అనురాగానికి ఆలవాల మీ అపురూప బంధం,దేవుడిచ్చిన గొప్ప వరం ,ఈ బంధం,శ్రావణ పౌర్ణమి రోజునే రాఖి పండుగ ఈ పండగ దేశంలో అందరూ జరుపుకుంటారు.

## ఏకశిలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**- ఏకశిలా విద్య సంస్థల డాక్టర్ తిరుపతి రెడ్డి**










**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్టు18:** రక్షాబంధన్ కుల మతాలకి అతీతంగా సహృదయంతో జరుపుకునే పండుగని ఏకశీల విద్య సంస్థల చైర్మన్ డాక్టర్ శ్రీ తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం అయినవోలు మండలం ఖమ్మం హైయోలోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్ నందు విద్యార్థులు ఉపాధ్యాయులతో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకశీల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ శ్రీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్షాబంధన్ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి రక్ష కట్టే ముందు నీకు నేను రక్ష నాకు నీవు రక్ష మనం ఈ దేశానికి రక్ష అంటూ ధరిత్రిపై ప్రయాణం చేసి ప్రకృతిని మానవాళిని మరియు ప్రత్యేకంగా మహిళల్లోని రక్షిస్తానని వాగ్దానం చేసి ఆచరించే శ్రేష్టమైన పండుగని అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని తోటి వారి రక్షలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం ఏకశిలా ప్రిన్సిపాల్ ఎండి బాబా వైస్ ప్రిన్సిపాల్ కూనూర్ రవి మాట్లాడుతూ. ముందస్తు రక్షబంధన్ విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.. తర్వాత ఉపాధ్యాయులకు రక్షలు కట్టగా బాలికల చేత సుమారు 2000 మందికి పక్షులు కట్టి సమస్త మానవాళిని కాపాడతామని వాగ్దానం చేసి ఆటపాటలతో సంస్కృతి సంబరాలు జరిపారు. పాఠశాల విద్యార్థులు అయినవోలు మండలంలోని కనకదుర్గ ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు వితరణ చేశారు సేవకులకు వృద్ధులకు రక్షలు కట్టి బటానిలయంలో విధుల్లో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందికి దక్షులు రక్షలు కట్టి వారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, రాకేష్, అరుణ్ కుమార్, నరేష్, కే రాజు, ప్రేమ్ కుమార్, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు18:** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో గౌడ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా చరిత్రకెక్కిన వీరుడి గురించి.చరిత్రకారులు చెప్పని యోధుడి జీవిత విశేషాల గురించి తెల్లోడిమీద తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగిన విషయం. కానీ తెల్లోడు మన దేశంపై కన్నేయడం కంటే ముందే సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని.. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన ఒక బహుజన వీరుడిగాథ గురించి ఎంతమందికి తెలుసు అంటే మాత్రం ఆలోచించాల్సిన విషయమే. అందుకు కారణం చరిత్రలోని కీలక ఘట్టాలను రాసిన చరిత్రకారులు ఆ యోధుడిని మాత్రం కావాలనే విస్మరించారనే వాదన ఉంది. ఆ వీరుడు ఇంకెవరో కాదు. బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్ధంలోనే గొంతెత్తి నినదించడమే కాదు పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పట్టాపురం రాజు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ బాల్య రాజు గౌడ్ గౌడ పెద్దలు పట్టాపురం ఎల్ల గౌడ్ మందాపురం ప్రభాకర్ పల్లె ప్రకాష్ గౌడ్ పల్లె ఎల్లయ్య గౌడ్ పట్టాపురం శ్రీధర్ గౌడ్ పట్టాపురం రమేషు గౌడ్‌లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలో టిఆర్‌పిఎస్ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుని ఎలక్షన్

**- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్టు18:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుని ఎన్నికకు ఓటింగ్ మండల కేంద్రంలోని కనకమాలక్ష్మి జువెలర్స్ షాప్ పైన కొనసాగింది. పద్మశాలి కుల బాంధవులు ఓటు హక్కును పెద్ద వంగర మండలంలో1 39 ఓట్లు, తొర్రూరు మండలంలో 327 ఓట్లు, దంతాలపల్లి మండలంలో 100 ఓట్లు సాయంత్రం నాలుగు గంటల వరకు 80% ఓటింగ్ ప్రక్రియ వినియోగించుకోనున్నారు.పెద్దవంగర ,తొర్రూరు, దంతాలపల్లి,మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన పద్మశాలి కుల బాంధవులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ ఓటింగ్ ప్రక్రియ ఎన్నికల అధికారుల సమక్షంలో ప్రశాంతంగా కొనసాగింది.జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న కోశాధికారి పెండెం రమేష్ ,జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సోమశేఖర్ మరియు తొర్రూర్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్, కోశాధికారి, పెద్దవంగర మండల అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి ఎలగందుల సంతోష్ కుమార్, కోశాధికారి.ఆడెపు సంజీవ మరియు తొర్రూరు మండల యువజన సంఘం అధ్యక్షులు కొండ్లె ఉమేష్ , మరియు పద్మశాలి వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, మరియు కుల బాంధవులు తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగించారు.

# శ్రీరామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

**- సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు18:** ఆదివారం తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని సాయి నగర్ లో శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ.. సాయుధ పోరాటమే దయమని స్వతంత్ర భారత మని స్వప్నమని బలంగా నమ్మి నా వ్యక్తి మన సుభాష్ చంద్రబోస్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ కార్యకర్తలు ఉపాధ్యక్షుడు తుర్పాటి తోట శ్రీనివాస్, సెక్రటరీ పేర్ల వీరస్వామి, పరచారక్ అధ్యక్షుడు తుర్పాటి కోటేష్, తెలంగాణ స్టేట్ సెక్రటరీ తుర్పాటి తోట సుబ్రహ్మణ్యం, పేర్ల వెంకటేశ్వర్లు, పేర్ల శ్రీనివాస్, భూతం సైదులు, తుర్పాటి సంజీవ, తుర్పాటి శంకర్, తుర్పాటి అశోక్,తుర్పాటి నరసింహ,తుర్పాటి శివ,తుర్పాటి సతీష్, కిన్నెర యాకూబ్, తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ క్రికెట్‌లో 16 ఏళ్లు పూర్తి చేసుకున్న విరాట్ కోహ్లీ..



విరాట్ కోహ్లీ పరిచయం అక్కర్లేని పేరు. విరాట్ ఇంటర్ నేషనల్ క్రికెట్ లోకి అడుగు పెట్టి నేటికి 16 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ 16 ఏళ్ల కాలంలో అతను ఎన్నో ఘనతలు సాధించాడు. విరాట్ కోహ్లీ వన్డేల్లో తన 19వ ఏట ఆగస్టు 18, 2008న శ్రీలంకపై అరంగేట్రం చేశాడు. అతని అరంగేట్రం ప్రదర్శన సాధారణంగానే ఉంది. ఈ మ్యాచ్ లో అతను కేవలం 12 పరుగులు మాత్రమే చేశాడు. అయితే ఇది అద్భుతమైన ప్రయాణానికి నాంది పలికింది.వన్డేల్లో కోహ్లీ తన నిలకడతో త్వరగానే జట్టులోని కీలక ఆటగాళ్లలో ఒకరిగా నిలిచాడు. తన తొలి వన్డే సెంచరీని 2009లో శ్రీలంకపై సాధించాడు. అలాగే అత్యంత వేగంగా 8,000, 9,000, 10,000, 11,000, 12,000 పరుగులు చేశాడు. %ూణ×%లలో అత్యంత వేగంగా ఈ మైలురాళ్లను చేరుకున్న రికార్డును కోహ్లీ పేరిట ఉంది. విరాట్ కోహ్లీ 2011 లో వెస్టిండీస్‌పై తన టెస్టు అరంగేట్రం చేశాడు. త్వరలోనే జట్టులో ప్రధాన సభ్యుల్లో ఒకడిగా నిలిచాడు.2012లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాపై కోహ్లీ తన తొలి టెస్టు సెంచరీని సాధించాడు. కోహ్లీ టెస్ట్ కెరీర్ లో ఏడు డబుల్ సెంచరీలు ఉన్నాయి. టెస్టుల్లో అత్యధిక డబుల్ సెంచరీలు బాదిన భారత ఆటగాడిగా కోహ్లీ రికార్డును సొంతం చేసుకున్నాడు. విరాట్ కోహ్లీ 2010లో టీ20 జింబాబ్వే పై అరంగేట్రం చేశాడు. ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) కెప్టెన్‌గా, టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన వారిలో కోహ్లీ ఒకడిగా నిలిచాడు. 2016 సీజన్‌లో 973 పరుగులు చేశాడు.విరాట్ కోహ్లీ కెప్టెన్ గా భారత జట్టుకు సేవలు అందించాడు. టెస్ట్ కెప్టెన్సీ 2014 నుంచి 2022 వరకు నిర్వహించాడు. 2014లో టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన కోహ్లీ 2018-19 సీజన్‌లో ఆస్ట్రేలియాలో వారి మొట్టమొదటి సిరీస్ విజయంతో సహా అనేక చారిత్రాత్మక సిరీస్ విజయాలను అందించాడు. 2017 నుంచి 2021 వరకు వన్డే, టీ20 లకు విరాట్ కోహ్లీ కెప్టెన్ గా వ్యవహరించాడు. 2017లో %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్స్‌కు తీసుకెళ్లాడు. 2019 ప్రపంచ కప్‌లో ఇండియా సెమీ-ఫైనల్‌కు చేరుకుంది.కోహ్లీ కెరీర్ అనేక %×జజ% అవార్డులు ఉన్నాయి. 2017, 2018లో %×జజ% క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రతిష్టాత్మకమైన సర్ గార్ఫీల్డ్ సోబర్స్ ట్రోఫీని గెలుచుకున్నాడు. కోహ్లీ ఇతర క్రికెటర్ల కంటే వేగంగా 70 అంతర్జాతీయ సెంచరీల మైలురాయిని చేరుకున్నాడు.

# పేదల పక్షపాతి ఝాన్సీ రెడ్డి









**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు18:** పేదల పక్షపాతి ఝాన్సీ రెడ్డి అని, నియోజకవర్గ అభివృద్ధికి కంకణ బద్ధులై ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.ఆదివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మపురం రోడ్డులోని భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.దుబ్బ తండాలో కాంగ్రెస్ నాయకులు ధారావత్ సోమన్న ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి,మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,కూరగాయల మార్కెట్ లో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్,బిజ్జాల మాధవి అనిల్,కంటయపాలెం రోడ్ లో ఇరానీ చాయ్ నిర్వాహకులు,బస్టాండ్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం,పాల కేంద్రం వద్ద యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.విశ్రాంతి భవనంలోని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం చేపట్టారు.గెస్ట్ హౌస్ లో మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో దుబ్బ తండ నుండి పాల కేంద్ర వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పట్టణంలో శాంతి కపోతాన్ని వదిలారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ...సేవా దృక్పథంతో ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లో అడుగు వేశారని, పౌరసత్వం రాకుండా అడ్డుపడినా వారసత్వాన్ని బరిలో నిలిపి విజయం సాధించారని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో ఝాన్సీ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఝాన్సీ రాజేందర్రెడ్డి అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని వదిలి వచ్చారని అన్నారు.ఎలాంటి అధికారం లేనప్పుడే పేద ప్రజల కోసం పాఠశాలలు,ఆరోగ్య కేంద్రాలను నిర్మించిన ప్రజాసేవకురాలని, అమెరికాలో ఉన్న తెలుగు మహిళల సాధికారత కోసం కృషిచేసి ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచిన ధైర్య శీలి ఝాన్సీ రెడ్డి అని కొనియాడారు.ఉద్యోగాలు నిరుత్సాహంగా ఉన్న యువత, మహిళల కోసం అండగా నిలిచేందుకు కంటయపాలెం గ్రామ శివారులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్న సమాజ సేవకురాలు ఝాన్సీ రెడ్డి అని, నిరంకుశ పాలన నుండి పాలకుర్తి ప్రజలకు విముక్తి కల్పించిన వీరవనిత ఝాన్సీ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాతోత్ హమ్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజ శేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, పెదగా ని సోమయ్య, కిషోర్ రెడ్డి, బాపురెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,తూనం రోజా ప్రభుదాస్,నర్కుటి గజానంద్, దొంగరి రేవతి,బిజ్జాల మాధవి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు ప్రశాంతి,కాంగ్రెస్ నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,అచ్చిరెడ్డి,అశోక్ రెడ్డి,చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న,గుండాల నరసయ్య,విక్రమ్ రెడ్డి,కిషన్ యాదవ్, వరప్రసాద్, శంకర్,బిక్షం గౌడ్,జలీల్,నడిగడ్డ శ్రీనివాస్, ముధసాని సురేష్‌లు పాల్గొన్నారు.

# కోల్‌కతా రేప్ ఘటనపై సూర్యకుమార్ ఇన్‌స్టాలో పోస్ట్..



కోల్‌కతాలో జరిగిన సామూహిక అత్యాచారం-హత్య ఘటన అందరినీ కలచివేసింది. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్‌తో పాటు యావత్ దేశమంతా ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. దేశ వ్యాప్తంగా ఇలాంటి అనేక సంఘటనలు అందరి దృష్టిని ఆకర్షించాయి.ఇలాంటి ఘటనలతో బాధపడుతున్న కుటుంబ సభ్యులకు భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఒక మెస్సెజ్ ఇచ్చాడు. ఆయన ఇన్‌స్టాలో ఓ స్టోరీని పంచుకున్నాడు. 'కూతుర్ని కాపాడుకోవడం కంటే.. కొడుకు, తమ్ముడు, భర్త, తండ్రి, స్నేహితులకు చదువు చెప్పించడం మేలు' అని తెలిపాడు.సూర్యకుమార్ యాదవ్ తన ఇన్‌స్టా స్టోరీలో ఆదివారం (ఆగస్ట్ 18) ఒక ఫొటోను పోస్ట్ చేసాడు. అందులో "మీ కూతుర్ని రక్షించండి" అని రాశాడు. అయితే.. అతను ఈ లైన్‌ను కట్ చేసి, మీ కొడుకును ఎడ్యుకేట్ చేయండి. మీ సోదరులకు చదువు చెప్పండి, మీ తండ్రికి, భర్తలకు మరియు స్నేహితులకు చదువు చెప్పండి. మీరు మీ కొడుకు, సోదరులకు చదువు చెప్పించకపోతే, ఇలాంటివే జరుగుతాయని చెప్పాడు. కూతుళ్లను రక్షించాల్సిన అవసరం లేదు.. కానీ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూర్య స్పష్టంగా చెప్పాడు.సూర్యకుమార్ గురించి మాట్లాడితే.. అతను ప్రస్తుతం బుచ్చిబాబు టోర్నమెంట్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. మూడు ఫార్మాట్లలో భారత్‌కు ఆడాలనుకుంటున్నట్లు తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. కానీ.. వన్డే ఇంటర్నేషనల్, టెస్ట్‌లో అతని రికార్డు అంత బాగా లేదు. ఈ క్రమంలో అతన్ని ఆ ఫార్మాట్ల నుంచి తప్పించారు. ప్రస్తుతం టీ20 జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు వహిస్తున్నాడు. కాగా.. వన్డే, టెస్ట్ జట్టులో పునరాగమనం కోసం ఎదురు చూస్తున్నాడు.

# కళ్లు చెదిరే సిక్స్ కొట్టిన ద్రవిడ్ కొడుకు సమిత్ ద్రవిడ్..

భారత మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ కుమారుడు సమిత్ ద్రవిడ్ కూడా క్రికెట్‌లో రాణిస్తున్నాడు. సమిత్ ద్రవిడ్ కొట్టిన సిక్స్ సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.సమిత్ ద్రవిడ్ ప్రస్తుతం మహారాజా ట్రోఫీ %ఖూజూ ు%20 టోర్నమెంట్‌లో మైసూర్ వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. శుక్రవారం బెంగళూరు బ్లాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సమిత్ ద్రావిడ్ కేవలం 7 పరుగులు మాత్రమే చేయ గలిగాడు. అయితే అతను కొట్టిన ఒక అద్భుతమైన సిక్సర్ కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది వారి యర్స్ కెప్టెన్ కరుణ్ నాయర్ మెరుపు అర్ధ సెంచరీతో 66 పరు గులు చేయగా.. సమిత్ ద్రవిడ్ 24 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్స్ తో24 పరుగులు చేశాడు.జగదీశ్ సుచిత్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.

# వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యను అభిషేక్ మను సింఘ్వికి పరిచయం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 18:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నానక్ రామ్‌గూడలోని హోటల్ షెరటాన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఎంపీ డా. కడియం కావ్య ని అభిషేక్ మను సింఘ్వికి పరిచయం చేశారు. తెలంగాణ నుంచి రాజ్యసభ ఉప ఎన్నికల్లో పోటీ చేయనున్న అభిషేక్ మను సింఘ్వి కి ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



# ఓడిపోతామనే భయంతో.. స్టేడియాన్నే మార్చేసిన పాక్..

పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఏ టెస్టు సిరీస్‌కైనా ముందు అంతా సవ్యంగా జరగడం ముఖ్యం. అయితే, పాక్ ఆటగాళ్ల మధ్య గొడవలు జరిగే అవకాశం ఉందనే చర్చలు ఓవైపు, అలాగే పాక్ క్రికెట్ బోర్డు నిర్ణయాలపైనే పలు వివాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. పాక్ క్రికెట్ బోర్డు ఇలా ఒకదాని తర్వాత ఒకటిగా నిర్ణయాలు తీసుకోవడం ఇబ్బందిగా మారింది. ఆ తర్వాత వాటిని తప్పించుకునేందుకు విచిత్రమైన కారణాలు



చెబుతుండడంతో అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. 12 రోజుల క్రితం పీసీబీ వేదికగా మార్చిన రెండో టెస్టు మ్యాచ్‌కు సంబంధించి మరోసారి చర్చకు కారణం.



# ఈ రేంజిలో దుమ్ము దులిపేస్తున్నావేంది 'దేవర'

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సోలో హీరోగా కనిపించి చాలా రోజులే అయింది. ఆయన అభిమానులు 'దేవర' సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ సినిమాకు సంబంధించి పోస్టర్స్ దగ్గర నుండి ట్రైలర్లు, సాంగ్స్ ఇన్స్టంట్ హిట్ గా నిలుస్తున్నాయి.ఇప్పటికే టీజర్ కు ఊహించని స్పందన రాగా.. ఫియర్ సాంగ్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. అయితే వీటన్నింటినీ మించి 'చుట్టమల్లె' సాంగ్ చార్ట్ బస్టర్ అయింది.ఇటీవల విడుదలైన చుట్టమల్లె లిరికల్ సాంగ్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. అనిరుధ్ రవిచందర్ అందించిన సోల్ ఫుల్ కంపోషన్‌తో ఈ పాట అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ పాట యూట్యూబ్‌లో విడుదలైనప్పటి నుండి ట్రెండింగ్‌లో ఉంది. చుట్టమల్లె యూట్యూబ్‌లో 100 మిలియన్ వ్యూస్‌ను కూడా సాధించింది. తెలుగు వెర్షన్‌లో చుట్టమల్లె ఇప్పటికీ 73 మిలియన్ వ్యూస్‌తో నంబర్ 1 స్థానంలో కొనసాగుతోంది. హిందీ వెర్షన్ కూడా 22 మిలియన్ల వ్యూస్ ను పొందింది. తమిళ వెర్షన్ 5 మిలియన్ల వ్యూస్ సాధించగా.. కన్నడ, మలయాళ వెర్షన్లు 2 మిలియన్ వ్యూస్‌ని సాధించాయి. ఈ పాటకు ఇప్పటి వరకు 104 మిలియన్ వ్యూస్ వచ్చాయి.దేవర సినిమా మొదటి లిరికల్ ఫియర్ సాంగ్ విడుదలైన తర్వాత పెద్ద సంచలనంగా మారింది. ఇక ఇప్పుడు చుట్టమల్లెతో సినిమాకు హైప్ మరింత పెరిగింది. మూడో లిరికల్ సాంగ్ కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేవర సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. షూటింగ్ చివరి దశకు చేరుకుంది.

# వారిపై చర్యలు తీసుకోవాలి.. హీరో మనోజ్ ట్వీట్

కోల్‌కతాలో డాక్టర్‌పై జరిగిన దారుణం గురించి ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తుతోంది. ఆమెకు న్యాయం జరగాలని ప్రతి ఒక్కరూ డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కొందరు ఆకతాయిలు.. సదరు బాధితురాలిని ఉద్దేశించి చెప్పుకోలేని విధంగా అసభ్యకర రీతిలో పోస్టులు పెడుతున్నారు. ఇప్పుడు వీటిపై టాలీవుడ్ హీరో మంచు మనోజ్ ట్వీట్ చేశాడు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. **పొరబడ్డారు.. తను నా భార్య కాదు: హరీశ్ శంకర్)**'జన్మనిచ్చిన మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమవ్వడం నా హృదయాన్ని ముక్కలు చేసింది. స్క్రీన్ వెనకాల ఉండి దారుణమైన పోస్టులు చేస్తున్న వారిని గుర్తించి శిక్షించడంలో విఫలమయ్యాం. కోల్‌కతా ఘటనలో బాధితురాలిని ఉద్దేశించి అసభ్యకర పోస్టులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి సంస్కృతిని నార్మలైజ్ చేయకుండా జవాబుదారీగా నిలబడాలని కోరుతున్నా' అని మనోజ్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.ఏం జరిగిందంటే? కోల్‌కతాలోని ఆర్ జీ కర్ ఆస్పత్రిలో రాత్రి పూట విధుల్లో ఉన్న 31 ఏళ్లట్రైనీ డాక్టర్‌పై దారుణంగా అత్యాచారం చేసి, ఆపై హతమార్చారు. ఈ ఘటన



తెల్లవారుజామున జరిగింది. తొలుత ఈ ఘటనని ఆత్మహత్య అనుకున్నారు. కానీ యువతి శరీరంపై దాడి చేసిన గుర్తులు ఉండగా పోస్టు మార్టం చేయగా రిపోర్టులో ఆమెపై సాముహిక అత్యాచారం జరిగిందని విషయం బయటపడింది.

# మోహన్ లాల్‌కి అస్వస్థత, ఆస్పత్రికి తరలింపు




ప్రముఖ మళయాళం స్టార్ హీరో మోహన్ లాల్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను కుటుంబసభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. మోహన్ లాల్‌ని పరీక్షించిన వైద్యులు.. ఆయన తీవ్ర జ్వరం, కండరాల నొప్పులతో పాటు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్టు గుర్తించారు. అధికారిక మెడికల్ రిపోర్ట్ ప్రకారం.. మోహన్ లాల్ వైరల్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్ బారిన పడినట్టు డాక్టర్లు అనుమానిస్తున్నారు.వైరల్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్ సోకిన వారికి శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయి. ఇప్పుడు మోహన్ లాల్ కూడా అలాంటి సమస్యతోనే బాధపడుతున్నారు. ఆయన మరో 5 రోజుల పాటు ఎక్కడికి వెళ్లకుండా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఇటీవలే గుజరాత్‌లో ' %వా%2:ఇంపురాన్ ' అనే సినిమా షూటింగ్ ముగించుకుని కొచ్చికి వచ్చిన తరువాతే మోహన్ లాల్ అనారోగ్యం బారినపడినట్టు కుటుంబసభ్యులు తెలిపారు.మోహన్ లాల్ తొలిసారిగా డైరెక్షన్ విభాగంలో తన అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. బారోజ్ అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కూడా పూర్తి చేసుకుంది. అక్టోబర్ 2న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా రిలీజ్ కానుంది. భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ కలిగిన స్టార్ హీరో తొలిసారిగా డైరెక్ట్ చేస్తోన్న సినిమా కావడంతో బారోజ్ మూవీపై మోహన్ లాల్ అభిమానుల్లో భారీ అంచనాలే నెలకొని ఉన్నాయి. వాస్తవానికి బారోజ్ సినిమా ఈ ఏడాది మార్చి 28నే విడుదల కావాల్సి ఉండగా.. పోస్ట్ ప్రొడక్షన్‌లో తలెత్తిన ఇబ్బందుల కారణంగా ఆలస్యం అవుతూ వచ్చింది.

# వెండితెరపై మరోసారి సందడి చేయనున్న శివాజీ-లయ జోడీ..!



శివాజీ, లయ జోడీ మరోసారి వెండితెరపై కనువిందు చేయనున్నది. ఇద్దరి కాంబినేషనల్‌లో టాటా బిర్లా మధ్యలో లైలా, అదిరిందయ్యా చంద్రం, మిస్సమ్మ చిత్రాలు రాగా..ప్రేక్షకులను ఆకట్టున్నాయి. దాదాపు 15 సంవత్సరాల తర్వాత మరోసారి జంటగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. శివాజీ, లయ హీరో హీరోయిన్లుగా ఓ కామెడి క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కనున్నది. ఈ మూవీకి సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన ఈ మూవీతోనే దర్శకుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు. మరో విశేషం ఏంటంటే శివాజీ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.తన సొంత శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరగ్గా.. ప్రముఖ నిర్మాత దిల్ రాజు క్లాప్ కొట్టారు. శివాజీ తనయుడు రిక్కీ కెమెరా స్విచ్చాన్ చేయగా.. స్టార్ డైరెక్టర్ బోయపాటి శ్రీనివాస్ ముహూర్తం షాట్‌కు దర్శకత్వం వహించారు. ఈ నెల 20 నుంచి చిత్రం రెగ్యులర్ షూటింగ్ జరుగనున్నది. ఇంకా సినిమా టైటిల్ ఖరారు కాలేదు. త్వరలోనే మిగతా ఆర్టిస్టుల వివరాలను ప్రకటించనున్నారు. లయ చివరిసారిగా టాటాబిర్లా మధ్యలోలైలా చిత్రంలో కనిపించింది. చివరిసారిగా అమర్ అక్బర్ ఆంథోనీ మూవీలో అతిథి పాత్రలో మెరిసింది. ప్రస్తుతం మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తున్నది. ఈ మూవీతో నితిన్ తమ్ముడు మూవీలో సైతం నటిస్తున్నది.

# ఖాళీగా కాదు.. చాలా జాగ్రత్తగా ఉంటున్నా: ఆకాశ్ జగన్నాథ్

**ఇంటర్నెట్ డెస్క్:** కథల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నానని ఆకాశ్ జగన్నాథ్ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో విడుదల చేశారు."నువ్వేం సినిమాలు చేస్తున్నావ్?ఎందుకు కొత్త చిత్రాలను ప్రకటించట్లేదు?అని చాలా రోజుల నుంచి చాలామంది అడుగుతున్నారు. నీ కొత్త సినిమా కబురు విని రెండేళ్లు గడిచిందని నాన్నను ఇష్టపడేవారూ అంటున్నారు. ఎందుకు ఖాళీగా ఉంటున్నావ్? అని అడిగారు. ఖాళీగా ఉండడం కాదు చాలా జాగ్రత్తగా ఉంటున్నా. ఈ గ్యాప్‌లో ఎన్నో స్టోరీలు విన్నా. ఎట్టకేలకు అద్భుతమైన దర్శకుడు, నిర్మాణ సంస్థను ఎంపిక చేసుకున్నా. ఈసారి మంచి విజయం అందుకోవాలని ఆకాంక్షిస్తున్నా. సోమవారం నా తదుపరి ప్రాజెక్టు ప్రారంభం కానుంది. మంచి అప్‌డేట్ కూడా రానుంది. మీరంతా నాకు సపోర్ట్ చేయాలి" అని ప్రేక్షకులను కోరారు.దర్శకుడు పూరి జగన్నాథ్ తనయుడే ఈ ఆకాశ్. ఆకాశ్ పూరిగా ఉన్న తన పేరును ఆకాశ్ జగన్నాథ్‌గా ఇటీవల మార్చుకున్నారు. తన తండ్రి తెరకెక్కించిన 'చిరుత', 'బుజ్జిగాడు', 'ఏక్ నిరంజన్' తదితర చిత్రాల్లో బాల నటుడిగా సందడి చేసిన ఆకాశ్.. 'ఆంధ్రాపోరి'తో హీరోగా మారారు. ఆయన చివరి చిత్రం 'చోర్‌బజార్'. 2022లో విడుదలైంది.



# యూట్యూబ్ ట్రేండింగ్ లో 'ది గోట్' ట్రైలర్




వెంకట్ ప్రభు దర్శకత్వంలో దళపతి విజయ్ నటించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' చిత్రం సెప్టెంబరు 5, 2024న పలు భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానుంది. విజయ్‌తో వెంకట్ ప్రభు చేస్తున్న మొదటి సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ది గోట్ విజయ్ యొక్క 68వ చిత్రం. డి-ఏజింగ్ టెక్నాలజీ ద్వారా సాధించిన యువ వెర్షన్‌తో విజయ్ ఈ చిత్రంలో రెండు లుక్స్‌లో కనిపించనున్నాడు. ఇటీవలే మూవీ మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ ని విడుదల చేసారు. తాజాగా ఇప్పుడు ఈ సినిమా ట్రైలర్ యూట్యూబ్ లో ట్రేండింగ్ వన్ పోసిషన్ లో ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని తెలియజేసేందుకు చిత్ర బృందం సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, జయరామ్, స్నేహ, లైలా, యోగి బాబు, VTV గణేష్, అజ్మల్ అమీర్, మనోబాలా, వైభవ్, ప్రేమి, అజయ్ రాజ్ మరియు అరవింద్ ఆకాష్ కీలక పాత్రలలో నటిస్తున్నారు. AGS ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించిన ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. ఈ థ్రిల్లర్ 2004 మాస్కో మెట్రో బాంబు దాడి నుండి ప్రేరణ పొందింది.

# ఆ వీడియోలో ఉన్నది నా భార్య కాదు




రీసెంట్‌గా రిలీజైన 'మిస్టర్ బచ్చన్' సినిమాకు నెగిటివ్ టాక్ వచ్చింది. మరీ ముఖ్యంగా విడుదలకు ముందు దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడిన దానికి.. మూవీ వచ్చిన తర్వాత అసలు పొంతనే లేదు. దీంతో ట్రోలర్స్ రెచ్చిపోయారు. సినిమాలో కంటెంట్ పట్ల విమర్శలు చేస్తున్నారు. మరోవైపు హరీశ్ శంకర్ భార్య ఈమెనే అని ఓ నటి ఫొటో వైరల్ అవుతోంది. తాజాగా ఈ విషయమై హరీశ్ శంకర్ క్లారిటీ ఇచ్చేశారు.చాన్నాళ్ల నుంచి ఇండస్ట్రీలో ఉన్న హరీశ్ శంకర్.. 'గబ్బర్ సింగ్' సినిమాతో బోలెడంత పేరు తెచ్చుకున్నారు. కాకపోతే దాన్ని కొనసాగించే క్రమంలో తప్పటడుగులు వేస్తున్నారు. అలాంటి తప్పిదమే తాజాగా రిలీజైన 'మిస్టర్ బచ్చన్'. సరే దీని గురించి వదిలేస్తే గతంలో ఇదే రవితేజతో 'మిరపకాయ్' అనే మూవీ చేశారు. ఇందులో హీరోయిన్ రిచా గంగోపాధ్యాయ పక్కన ఓ అమ్మాయి నటించింది. అయితే ఈమెనే హరీశ్ శంకర్ భార్యని సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు కనిపించాయి.తాజాగా ఇదే విషయమై ఓ ఇంటర్వ్యూలో హరీశ్ శంకర్‌ని అడగ్గా.. తన భార్య పేరు, ఆ అమ్మాయి పేరు స్నిగ్ధ అని అందుకే చాలామంది పొరబడుతున్నారని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఆ అమ్మాయి అమెరికాలో జాబ్ చేసుకుంటోందని అన్నాడు. దీంతో ఓ క్లారిటీ వచ్చేసినట్లయింది. ఇదిలా ఉండగా హరీశ్ శంకర్.. రామ్‌తో తన తర్వాత సినిమా చేయబోతున్నాడు. బచ్చన్ మూవీ ప్రమోషన్స్‌లో ఈ విషయాన్ని బయటపెట్టాడు.